క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : మండలంలోని రాళ్లజనగాం గ్రామానికి చెందిన తెల్జిరి బాలయ్య, పట్టణంలోని గుండ్లపల్లికి చెందిన దూశెట్టి రామచంద్రయ్యలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు శుక్రవారం పట్టణంలో వేర్వేరుగా అందజేశారు. కార్యక్రమంలో రాళ్లజనగాం సర్పంచ్ తెల్జిరి శ్రీశైలం, నాయకులు నర్సింహగౌడ్, మహేష్, శేఖర్ తదితరులున్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోటకొండూర్ : విద్యుత్ రంగాన్ని సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టించారని ఆరోపిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బుగ్గ మహేష్, బుగ్గ శ్రీనివాస్, కొంత మోహన్‌రెడ్డి, తండ రంగయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, గౌతమ్‌రాజు, నవీన్‌రెడ్డి, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ జిల్లా కార్యదర్శిగా మహేష్ నేత



నియామకపత్రం అందుకుంటున్న మహేష్

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన ఎలగందుల మహేష్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.

బీసీ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం : నేడు హైదారాబాద్‌లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ప్లీనరీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తిక్, సుర్వి యాదయ్య, సికిలమెట్ల శ్రీహరి, వెంకటేశం, లక్ష్మణ్, అంజయ్య, సతీష్, భిక్షం, నరేష్ తదితరులున్నారు.

'కథ చెబుతారా.. ఊ కొడుతాం' అంశంపై ఈనెల 19న పోటీలు

భువనగిరి : పట్టణంలోని శ్రీవాణి విద్యాలయంలో టీటీడీ ఆధ్వర్యంలో ఈనెల 19న కథ చెబుతారా.. ఊ కొడుతాం అనే అంశంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ధర్మ ప్రచారకర్తలు పోల శ్రీనివాస్‌గుప్త, ఉమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 10గంటలకు శ్రీవాణి విద్యాలయంలో పురాణ, ఇతిహాస, చారిత్రక అంశాలపై నిర్వహించే పోటీలకు హాజరు కావాలని కోరారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 77806 16281ను సంప్రదించాలని కోరారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముదిరాజ్‌లు సద్వినియోగం చేసుకోవాలని మత్స్య పారిశ్రామిక సొసైటీ జిల్లా చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంజయ్‌బాబును సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ బోయిని ఝాన్సీ, పెంట నర్సింహ, జిల్లా అధ్యక్షుడు కొలువుల హరినాథ్, మండల అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, నారాయణ, నర్సయ్య, రాములు, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన ముదిరాజ్ ప్రతినిధులు శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామకృష్ణ, జంగయ్య, రమేష్, సత్తయ్య, గణేష్, వీరేష్, తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల చేయూత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన దాసరి రవి భార్య బాలమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో భర్త రవి అనారోగ్యంతో బాధపడుతుండటంతో శుక్రవారం రవితో పాటు 1996–97లో పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు రూ.30వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. సాయం అందించిన వారిలో మెట్టు చంద్రశేఖర్, రమేశ్, ధనుంజయ్య, శ్రీనివాస్, దయాకర్, సత్యనారాయణ, నాగరాజు, డి.బాలరాజు, రామిరెడ్డి, బస్వయ్య ఉన్నారు.

రైతులకు బ్యాంకు కష్టాలు

- మండల కేంద్రంలో కమర్షియల్ బ్యాంకు లేక అవస్థలు
- నగదు లావాదేవీలకు ఇతర మండలాలకు వెళ్లాల్సిందే..
- ఇబ్బందులు పడుతున్న రైతులు



చాడ బ్యాంకు వద్ద వేచిఉన్న రైతులు

ఆత్మకూరు(ఎం) : మండలంలో కమర్షియల్ బ్యాంకు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వారి ఖాతాల్లో నగదు వేసుకోవాలన్నా, ధాన్యం డబ్బులు, పంట పరిహారం డబ్బులు, రైతు బంధు డబ్బులు పడ్డాయో.. లేదో తెలుసుకోవాలన్నా, తీసుకోవాలన్నా ఇతర మండలాల్లోని బ్యాంకులను ఆశ్రయించాల్సివస్తుంది. దీంతో పనితో పాటు సమయాన్ని కోల్పోవాల్సి వస్తుందని మండల రైతులు వాపోతున్నారు. మండలంలో మొత్తం 23గ్రామాలు ఉన్నాయి. కాని మండల కేంద్రంలో గల ఏపీజీవీ బ్యాంకు కింద మండలంలోని కొన్ని గ్రామాలు, మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంలో గల సెంట్రల్ బ్యాంకు కింద కొన్ని గ్రామాలు, వలిగొండ మండలం ఆంధ్రా బ్యాంకు కింద కొన్ని గ్రామాలు, మోత్కూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కింద కొన్ని గ్రామాలను విలీనం చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్లడానికి మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కలగానే కమర్షియల్ బ్యాంకు ఏర్పాటు..

23గ్రామాలు గల మండలంలో కమర్షియల్ బ్యాంకు ఏర్పాటు డిమాండ్ కలగానే మిగిపోయింది. మండల కేంద్రంలో ఒకే ఒక్క గ్రామీణ బ్యాంకు ఉంది. దీంతో కమర్షియల్ బ్యాంకు అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముత్తిరెడ్డిగూడెంలో ఉంది. మండలంలో రైతుల బ్యాంకు ఖాతాలు 14,283 ఖాతాలు, సమభావన సంఘాల సభ్యుల ఖాతాలు 7,202 ఖాతాలు, గ్రామ సంఘాల ఖాతాలు 661 ఖాతాలు లావాదేవీల్లో ఉంటున్నాయి. ఇవి కాక పర్సనల్ బ్యాంకు ఖాతాలు, స్టూడెంట్ ఖాతాలు ఉన్నాయి.

ఏటీఎంలు లేక ఇబ్బందులు..

మండల కేంద్రంలో ఏపీజీవీ బ్యాంకు వద్ద ఇంత వరకు ఏటీఎం సౌకర్యం లేదు. ముత్తిరెడ్డిగూడెం సెంట్రల్ బ్యాంకు వద్ద ఉన్న ఏటీఎం సుమారు 10సంవత్సరాల నుంచి పనిచేయకపోవడంతో నిరుపయోగంగా ఉంటుంది. దీంతో ఏటీఎం కార్డులు ఉండి కూడా లేనట్లుగానే అవుతుంది. ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో ఫోన్ సమాచారం సక్రమంగా రాకపోవడంతో నగదు విత్‌డ్రా చేయడానికి, బ్యాలెన్స్ తెలుసుకోవడానికి బ్యాంకు వద్దకు పోవాల్సి వస్తుండంతో పలువురు నానాఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో కమర్షియల్ బ్యాంకు ఏర్పాటు చేసి, ఏటీఎం సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

కమర్షియల్ బ్యాంకు ఏర్పాటు చేయాలి



మండలంలో గ్రామీణ బ్యాంక్ మాత్రమే ఉంది. కమర్షియల్ బ్యాంకు ముత్తిరెడ్డిగూడెంలో ఉంది. ప్రస్తుతం మోటకొండూరు పరిధిలో ఉంది. 23గ్రామాలు గల ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో కమర్షియల్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చాం. కమర్షియల్ బ్యాంకు లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

– జన్నాయికోడె నగేష్, సర్పంచ్, ఆత్మకూరు(ఎం)

అభివృద్ధిలో పరిశ్రమలు తోడ్పాటు అందించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమలు తమవంతుగా తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామంలో బృందావన్ లేబోరేటరీ పరిశ్రమ అందించిన నిధులు రూ.30లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పరిశ్రమల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా కాకుండా సేవా దృక్పదంతో ఉండాలన్నారు. తమ పరిశ్రమలు ఉన్న గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో నిధులను వెచ్చిస్తున్న యాజమాన్యాల సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి, బృందావన్ పరిశ్రమ ఎండీ రామయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కొత్త పర్వతాలు, ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రాం రెడ్డి, ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఎరుకల సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పట్టణంలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేవరాయ కుమార్, ఎరుకల సంఘం అధ్యక్షుడు దేవరాయ భిక్షపతి, ఉపాధ్యక్షుడు పుడుత శ్రీరాములు, బిజిలి రమేశ్, దేవరాయ నర్సింహ, శ్యామ్, శంకరయ్య పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భువనగిరి : తమకు జీవనాధారమైన వ్యవసాయ భూములు, కన్నతల్లిలాంటి ఊరిని బస్వాపురం రిజర్వాయర్ కోసం త్యాగం చేసి బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గ్రామస్తులకు పునరావాస ప్యాకేజీ కింద స్థలాల పట్టాలను శుక్రవారం రాయగిరిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎన్ తిమ్మాపురం వాసుల త్యాగం వల్లే నేడు బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. గ్రామస్తులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పెద్ద కొడుకులా వారికి వెన్నంటి ఉంటానన్నారు. మొత్తం 1,053 మంది ముంపు బాధితులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మల్లయ్య, సర్పంచ్ పిన్నం లతరాజు, ఎంపీటీసీ శారద, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ శాగంటి శైలజ

రామన్నపేట : ఆరోగ్యలక్ష్మి పథకాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ శాగంటి శైలజ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెల్లంకి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుభ శుక్రవారం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సూపర్‌వైజర్ హేమలత, టీచర్లు జ్యోతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



మానవహారంలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

భువనగిరి : విద్యా రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం పట్ల బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద ఆధారపడి చదువుకుంటే వాటి బకాయిలను విడుదల చేయక అన్యాయం చేస్తుందన్నారు. పెండింగ్ ఉన్న రూ.5,300కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోడ బుచ్చిబాబు, నల్లగొండ విభాగ్ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ సామల సాయికుమార్, భువనగిరి నగర కార్యదర్శి నల్లవెల్లి శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజయ్, సన్నీ సాయికిరణ్, వేణు, విజయ్, మధు, కిరణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



రామన్నపేట : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు



తుర్కపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న అయిలయ్య, నాయకులు



బీబీనగర్‌లో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

బొమ్మలరామారం : జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ దాసరి పాండు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. 10రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అనంతరం ఎంపీడీఓ సరితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సల్లూరి కుమార్, నాయకులు ర్యాకల శ్రీశైలం, సిద్దెంకి యాదగిరి, లక్ష్మీకాంతం, దశరథ, హరీష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కార్మికులతో కలిసి ముట్టడించారు. అంతకు ముందు, దీక్షా శిబిరాన్ని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు రామనర్సయ్య, నర్సింహ, అండాలు, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా టీపీసీసీ ప్రధానకార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, దేవేందర్, సైదులు, నర్సింహ, రమేష్, ఇజాజ్‌పాష పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి

రామన్నపేట : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా జీపీ కార్మికులు శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, కందుల నర్సింహ, కిషన్, ముత్యాల సాయిలు, ఎల్లయ్య, నరసింహ, లింగయ్య, యాదమ్మ, రేణుక, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఆందోళనలో భాగంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, రవీందర్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

బీబీనగర్ : గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీవాణికి కార్మికులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు యాదమ్మ, ఈశ్వర్, శ్రీనివాస్, బాలయ్య, యాదగిరి, రమేష్, గోవిందు పాల్గొన్నారు.

తాళం వేసి కార్మికుల నిరసన

మోత్కూరు : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం గేటుకు తాళం వేసి సమ్మె చేశారు. సమ్మెలో సైదులు, బుచ్చయ్య, లక్ష్మి, అంజయ్య, సోమయ్య, కృష్ణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపి మండల కేంద్రంలో చెత్త సేకరిస్తున్న ప్రైవేట్ వ్యక్తులను అడ్డుకున్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య మాట్లాడారు.

కార్మికులకు రూ.10వేల ఆర్థికసాయం..

కార్మికుల సమ్మెకు మద్దతుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పాల్గొని రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, రఘు, సత్యనారాయణ, నిఖిల్ ఉన్నారు.

వలిగొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, నాగేశ్వర్, మల్లేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. శుక్రవారం సమ్మెలో భాగంగా ఎంపీడీఓ బాలశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మధు, చాంద్‌పాషా, లింగస్వామి, బాబు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి : గ్రామాల్లో ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది నిర్వహించే వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేల్పుపల్లిలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, ఏఎన్ఎం భాగ్య, ఆశవర్కర్లు మంగ, సంతోష పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బొమ్మలరామారం : మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు సమష్టిగా కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామిడి శ్రావణ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామయువజన కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శంకర్, నర్సింహ, వెంకటేష్, శ్రీశైలం ఉన్నారు.

రాచకొండ కమిషనర్‌కు సన్మానం

చౌటుప్పల్ : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సందర్శనకు వచ్చిన రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్‌ను శుక్రవారం పలువురు టీఆర్ఎస్ నాయకులు కలిసి సన్మానించారు. వారిలో డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్, అమర్, రాఘవ, సాయికుమార్, గజేందర్, బాలాజీ, తదితరులు ఉన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో చిరుమల శ్రీను, బాలరాజు, కుమారస్వామి, జంగయ్య, ప్రశాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే బ్రిడ్జి మంజూరు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల–జంపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మించాలని 15ఏళ్లుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగానే బ్రిడ్జి మంజూరయ్యిందని బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రలో ఆయన మాట్లాడారు. బ్రిడ్జి పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలి

చౌటుప్పల్ : పట్టణంలోని వ్యాపారులు విధిగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో ట్రేడ్ లైసెన్స్‌లపై ఆయన తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో లైసెన్స్ తీసుకోని లక్ష్మీదుర్గ షాపింగ్ మాల్‌కు తాళం వేయించారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని మోగిలిపాకకు చెందిన షేక్ నబి ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును చౌటుప్పలోని డివిజనల్ కార్యాలయంలో డీఈ విజయభాస్కర్ రెడ్డి, జేఈఓ విశాల శుక్రవారం చెక్కు అందజేశారు.

స్కూల్ స్వీపర్ల భిక్షాటన

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు పట్టణంలో భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షులు బైరు జంగయ్య, సహాయ కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రమేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

వలిగొండ : మండలంలోని నరసాపురంలో వృద్ధులకు ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేతికర్రలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరామ్, శ్రీను, శ్రీధర్, సర్పంచ్ కావటి మత్స్యగిరి, ఉపసర్పంచ్ సుమీల శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు చేతి కర్రలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దయ్యాల రాజు, ఫౌండేషన్ చైర్మన్ మమత, సభ్యులు శ్రీధర్, శ్రీరామ్, శ్రీను, ఉపసర్పంచ్ అంజయ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికుల చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నాయకులు సామల శోభన్‌బాబు, సామల భాస్కర్, ఎడ్ల నరేష్, యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, వసంత, పద్మ, లక్ష్మి, అనసూర్య, కృష్ణ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు మంచినీటి క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గ్రామ శాఖ అధ్యక్షుడు అత్తి సత్తయ్య, ఉపసర్పంచ్ అత్తి భాస్కర్, వార్డుసభ్యులు సైదులు, నాగలక్ష్మి, స్వప్న రామచంద్రయ్య, వేణు, భాస్కర్, యాదగిరి, శరపోద్దిన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక ఉన్న పాఠశాలలో శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేష సాయి కెమికల్స్ సౌజన్యంతో విద్యార్థులకు నోట్, పాఠ్యపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ గడిగంటల రాములు, సర్పంచ్ ఆడెపు విజయస్వామి, ఎంఎస్ రెడ్డి, హెచ్ఎం మహదేవరెడ్డి, అనిత, రాజు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు దాత సహకారం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాకలో గల ఉప్పగడ్డవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత చెవ్వ కనకయ్య రూ.25వేల విలువైన షూ, సాక్స్‌లు, టై, ఐడీకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి.కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల దాత కనకయ్య ఉదారత చాటడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మండల విద్య నోడల్ అధికారి కె.రవీందర్, కాంప్లెక్స్ హెచ్ఎం.ఎర్ర లక్ష్మి, జి.సరళ, జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపై అవగాహన

గుండాల : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నులి పురుగుల నివారణపై ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హైమావతి మాట్లాడారు. నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, సూపర్‌వైజర్లు నాగజ్యోతి, భాగ్యలక్ష్మి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చౌటుప్పల్ : విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు



యాదగిరిగుట్ట : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1978–79లో పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న పలువురు ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రముఖుల పేరుమీద రిటైర్డ్ ఎంఈఓ ఎంఎస్.కృష్ణమూర్తి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, కర్నాటి సత్యనారాయణ, కళ్లెం అంజిరెడ్డి, అంబటి ప్రమీల, చింతల కరుణాకర్‌రెడ్డి, గంగాపురం దశరథ, దొమ్మాటి యాదగిరిరెడ్డి, గట్టు రఘురాములు, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : మండలంలోని పెద్దకందుకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996–97 పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు శుక్రవారం పట్టణంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ, మదర్ డెయిరీ అధ్యక్షుడు సిద్ధిలింగం, సీఐటీయూ జిల్లా నాయకులు గుండ్లపల్లి నగేష్, జాగిలాపురం శ్రీనివాస్, సీస స్వామి, బాలరాజు, లక్ష్మణ్, సిద్ధులు, జ్యోతి, భవాని, నాగలక్ష్మి, శ్రీలత, సంధ్యారాణి, పూలమ్మ, రేణుక, వరమ్మ, వెంకటేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణకు కృషిచేయాలి



నగర సంకీర్తన చేస్తున్న పురోహితులు

రాజాపేట : ధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని అఖిల భారత పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండు, ఉపాధ్యక్షుడు బొమ్మ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురంలో అఖిల భారత పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పురోహిత సంఘం ఆధ్వర్యంలో పూర్ణకుంభం, మార్కండేయ చిత్రపటంతో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధన, మార్కండేయ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ కులస్తులకు పద్మబ్రాహ్మణ పురోహితం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాలు, జిల్లా అధ్యక్షుడు అవురేణి కృష్ణ, సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, నాయకులు వెంకటేశం, పాండు, భాస్కర్, నరేందర్, కిశోర్, చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.